# మనసుకు చికిత్స

కథలు



డా.లక్ష్మీ రాఘవ

**Manasuku Chikitsa** - Kathasamputi
by **Lakshmi Raghava**

*First Edition:* August, 2020

© Author

*Address & For Copies :*
**Lakshmi Raghava**
Mob.: 94401 24700
3-99 Appagari Street,
Kurabalakota -517 350.
Chittoor Dist. AP.
email: lkamakoti@gmail.com

&

**Jyothivalaboju**,
Mob: 80963 10140

*Copies:* 500

*Book Price :* Rs. 100/-

*Book Designing & Production:*
**JV Publications: Jyothi Valaboju,**
Mob.: 80963 10140,
jyothivalaboju@gmail.com

*Cover Art:* **Rohini Kamakoti Bhatia**

*DTP & Type Setting:*
**K. Ravi Prabha**,
Mob.: 93999 32729

*Printed at:*
**Karshak Art Printers,**
Vidyanagar, Hyd.44,
Phone: 040-2761 8261

# ఇదీ వరుస...


| | | |
|---|---|---|
| 1. | మనసుకు చికిత్స | 11 |
| 2. | ఎంతైనా అమ్మ కదా! | 22 |
| 3. | మార్పు | 28 |
| 4. | ఉత్తరం | 34 |
| 5. | పెన్షన్ | 44 |
| 6. | ప్రయాణం | 48 |
| 7. | మలివయసులో ప్రేమలేఖ | 52 |
| 8. | ఇరుగూ పొరుగూ | 55 |
| 9. | పోరాటం | 63 |
| 10. | గాలిపటం | 67 |
| 11. | జాగ్రత్త | 75 |
| 12. | దొరకనిది... | 80 |
| 13. | ఆశయం | 82 |
| 14. | మాతృహృదయం | 89 |
| 15. | ముగింపు ఎలా? | 93 |
| 16. | సర్దుబాటు | 99 |
| 17. | పిల్లల మనసు | 104 |
| 18. | మేనేజర్ మాధవరావు | 111 |
| 19. | అత్తగారికో లేఖ | 114 |

20. విధి 118

21. ముందుచూపు 124

22. ఇది సమస్య కాదా? 129

23. నేనూ – కరోనా మోడల్ 137

24. ఇరుకు 140

25. మల్లేష్ 146

26. చిన్న బతుకులు 152

27. పాపం... కమల 157

# మనసుకు చికిత్స

అక్క భారతి వచ్చిందని చాలా సంతోషంగా వుంది మూర్తికి.

ఒక వయసు తరువాత చిన్ననాటి బాంధవ్యాలు గానీ, జ్ఞాపకాలు కానీ తలుచుకుంటూ వుంటే చాలా అపురూపంగా వుంటాయి. రెండు రోజులు ఎన్నో జ్ఞాపకాలను గుర్తుచేసుకుని మరీ ఆనందపడిపోయారు ఇద్దరూ ఆ వయసులో. అక్కా, తమ్ముళ్ళ ముచ్చట్లు వింటూ మురిసింది మూర్తి భార్య రాధ కూడా.

భారతి వున్న వూరికి దగ్గరగా ట్రాన్స్‌ఫర్ అవగానే వెళ్లి భారతిని చూసి వచ్చాడు మూర్తి. అక్క కోడలు సావిత్రి బాగానే మాట్లాడింది. అప్పుడే చెప్పింది భారతి "తమ్ముడూ, మీరు పూర్తిగా సెటిల్ అయ్యాక నీ దగ్గరికి వచ్చి పది రోజులు వుంటానురా" అని. ఆ మాట మీదే వెళ్లి భారతిని తీసుకుని వచ్చాడు మూర్తి.

ఇక రెండు రోజుల తరువాత వెళ్లిపోవాలన్నప్పుడు భారతి కొంచెం బెంగగా మూడ్ బాగాలేదన్నట్టు వుంటే "ఎప్పుడూ మనల్ని మనం ఉత్సాహపరచుకోవాలి అక్కా.." అన్నాడు వాతావరణాన్ని తేలిక చెయ్యడానికి.

"ఏమి ఉత్సాహమో మూర్తీ! ఎందుకు ఇంకా బతుకుతున్నానా అనిపిస్తుంది

అప్పుడప్పుడూ..” నాలుగు రోజులుగా బయటకు రాని విషయాలు తెలుస్తాయా అనిపించింది మూర్తికి.

“ఎందుకక్కా... కొడుకు దగ్గర హాయిగా వున్నావు.”

“హాయిగా అనకు... కోడలుకు నేనంటే విసుగు.”

“అలా ఏమీ అనిపించలేదే...”

“పైకి అలాగే అనిపిస్తుంది. ఎవరు వచ్చినా చక్కగా పలకరిస్తుంది. నాతో మాటలు వుండవు. తిండి పెట్టినప్పుడు తప్ప... నేను చెబితే ఎవరూ నమ్మరు, ఆఖరికి నా కూతురు కూడా...”

“అదేంటి?”

“అవునురా... మీకు అర్థం కాదు.”

“చెప్పు చెప్పు నాకు తెలిస్తే ఏమైంది?” ఆసక్తిగా అడిగాడు

“నాకేమో పొద్దున్న 5 గంటలకు లేవటం అలవాటు కదా.. లేచిన వెంటనే కాఫీ అలవాటు. వాళ్ళేమో తీరిగ్గా లేచి 7 గంటలకి కాఫీ ఇస్తే ప్రాణం వూసురూ అంటుంది. నేనే కాఫీ చేసుకుంటానంటే ‘గ్యాస్‌తో జాగ్రత్త మీరేమీ వెలిగించొద్దు’ అన్న ఆంక్షలు... బాత్‌రూమ్‌కి వెడితే బాగా నీళ్ళు పోసి వస్తాను.. కానీ ఆవిడ వెంటనే వెళ్లి ఇంకోసారి నీళ్ళు పోసి వస్తూంటే చూసి అడిగితే మీరు వెళ్లి వచ్చాక వాసన వస్తుంది’ అంటుంది. నేనేమైనా చిన్నపిల్లనా? ఎందుకు వాసన వస్తుంది? ఇక వారి కొడుకూ, కోడలూ వూరినుండి రాగానే నన్ను రూము ఖాళీ చేయించి హాలులో వున్న బాల్కనీలోకి మారుస్తారు. బాల్కనీకి చుట్టూ పరదాలు కట్టినా రూము అవుతుందా? పోనీ హాలులో ఒక మూలగా వుంటాను అంటే, ‘ఎవరైనా వస్తే బాగుండదు’ అన్న సమాధానం! భోజనం కూడా అన్నీ హొటల్‌లోలాగా ప్లేట్‌లో వడ్డించి రెండు కప్పులలో రసమూ, పెరుగూ పెట్టేస్తుంది. మళ్ళీ తిరిగి అడిగే పని లేకుండా... పోనీ వాళ్ళతోబాటు నేను కూడా తినవచ్చు కదా అంటే ‘మీరు తినడం నిదానం అవుతుంది. మీదయితే మేమిద్దరం తింటాం’ అంటే మారు మాట్లాడలేను కదా... ఇక నీకు నాకున్న సంగీతం పిచ్చి తెలుసు కదా.. ఇంట్లో మనసారా పాడుకుంటే ‘గోల’ అంటూంటే మానేసాను. సాయంకాలం ఇంటి ఎదురుగా వున్న గుడిలోకి వెళ్ళినప్పుడు దేవుడి ముందు ఒక పాట

# మార్పు

"ఎందుకమ్మా ఇలా అంటున్నావు? ఒకటి కాదు ఏకంగా నిన్ను మూడు కంపెనీలు పిలుస్తున్నాయి." ప్రశ్నార్థకంగా అడిగాడు తండ్రి రామచంద్ర కూతురు రమ్యని.

"నా కిష్టమైనది చెయ్యడం అలవాటు కదా నాన్నా! చిన్నప్పటినుండీ నాకు మీరు ఆ స్వేచ్ఛ ఇచ్చారు." తనను తాను సమర్థించుకుంది రమ్య.

"స్కూలు కాలం నుండి క్లాసు ఫస్ట్ వచ్చేదానివి. ఇంటర్‌లో ఎంసెట్ కోచింగ్ కూడా వద్దన్న నీవు ర్యాంకు సంపాదించుకున్నావు. నీవు కావాలనుకున్న ఇంజనీరింగ్ కాలేజీలో సీటు దొరకడం, దేనికీ నీవు మా కోరికలకు భిన్నంగా ప్రవర్తించలేదు లేదా మేము కోరినట్టే జరిగింది అనుకోవచ్చును. ఇప్పుడు బి టెక్ అవుతూనే ఆల్రెడీ కాంపస్ సెలక్షన్‌లో ఉద్యోగం వచ్చింది కదా. చేరవచ్చు... అనుకున్నాం నేనూ, మీ అమ్మా... ఇప్పుడు నీవు కంపెనీలలో చేరనని నీవు చదివిన కాలేజీలోనే లెక్చరర్‌గా చేరతాననీ అంటే ఏమనుకోవాలి? మంచి తెలివి గలదానివి, నీ అంత నీవుగా కంపెనీల జాబ్స్‌కు సెలెక్ట్ అయినదానివి ఒక మామూలు లెక్చరర్‌గా ఎందుకు పోవాలి?"

"నాకు టీచింగ్ ఇష్టం నాన్నా... మీకు తెలుసు.."

"అయితే మాత్రం కంపెనీలలో నీవు ఎదగడానికి ఆస్కారం వుంటుంది. గుర్తింపు వుంటుంది. మంచి జీతాలు వుంటాయి. అన్నిటికీ మించి నీకు మంచి సంబంధం వస్తుంది..."

"కంపెనీలలో మాత్రమే ఎదగగలమని మీకు ఎందుకు అనిపిస్తుంది? జీతం ఎక్కువ అనా లేక పెళ్లి అవటం సులభం అనా?"

"రెండూనూ... మాకూ బాధ్యత తీరాలి కదా!"

"మీకు మీ అమ్మాయి బాధ్యత తీరాలి అన్నది ముఖ్యమా? చుట్టూ వున్న సమాజంపట్ల మీకు బాధ్యత లేదంటారా?"

"ఇప్పుడు సమాజమూ, బాధ్యతా ఎందుకు గుర్తుకు వచ్చింది?"

"గుర్తుకు రావటం కాదు. మరచిపోకూడదు. మనమే సమాజం! అది బాగుండాలంటే మనమందరం బాధ్యులం కాదంటారా?"

"రమ్యా... చెప్పేదేదో సూటిగా చెప్పు..."

"సూటిగానే చెబుతున్నా నాన్నా, పోయిన నెల జరిగిన ఒక సంఘటన గుర్తుందా? ఆరేళ్ళ చిన్నారిని రేప్ చేసి చంపాడు 14 ఏళ్ల కుర్రాడు మన ఏరియా లోనే ..."

"అవును ఆ రోజు అందరమూ ఎంతగానో ఫీల్ అయ్యాము."

"ఫీల్ అవటంతో సరిపోదు అని నేననుకుంటున్నా. పోయిన సంవత్సరం మా కాలేజీలో ప్రేమించలేదని తన క్లాస్‌మేట్ ఒక అమ్మాయి మీద ఆసిడ్ పోసాడు ఒక విద్యార్థి. కొన్ని రోజులు ధర్నాలు, ర్యాలీలు చేశాము... తరువాత దాని గురించిన వార్త ఏమైనా ఉందా అని పేపర్స్‌లో చూస్తాము. "

"అంతే కదా... పోలీసులు, చట్టాలు ఉన్నాయి."

"అలా అనకండి నాన్నా... అదే నాకు జరిగివుంటే మీ స్పందన ఇలాగే వుండేదా? పోలీసులు, చట్టాలు తమ పని తాము చేస్తాయి అని చేతులు దులుపుకుంటారా? పదిసార్లు పోలీసుల చుట్టూ తిరుగుతారు... ఇంకోసారి ఇలా జరిగితే ఎలా అని ఆలోచిస్తారు. అందరికీ చెబుతారు.."

"అవును మరి... ఊరుకుంటామా?"

# పెన్షన్

**తం**డ్రి రాజారావు రిటైర్మెంట్ కోసం వచ్చాక రెండు రోజులు అక్కడే వుందామని ప్లాన్ చేసారు కొడుకులు శివ, రాజేష్. పిల్లలకు పరీక్షలు ఉండడంతో ఫ్యామిలీ మొత్తం రాలేకపోయారు.

తల్లీ, తండ్రీ, ఇద్దరు కొడుకులూ ఇలా వుండటం చాలా రోజుల తరువాత... శివకూ, రాజేష్‌కూ ఇష్టమైనవి చేసిపెట్టడానికి తాపత్రయపడుతూంది అమ్మ శాంతమ్మ.

పొద్దున్న లేచి తమ ఫ్రెండ్స్‌ను కలవడానికి వెళ్లారు శివ, రాజేష్.

మధ్యాహ్నం భోజనాల తరువాత రెస్టు. సాయంకాలం వీధిలో కూర్చున్న తండ్రీ కొడుకులు కాస్త పెద్దగా మాట్లాడ్డంతో దేవుడికి దీపం పెడుతున్న సీతమ్మ బయటకు తొంగిచూసింది. అందరూ కాస్త సీరియస్‌గా వున్నట్టు అనిపించి “ఏమైంది?” అని అడిగింది.

“ఏమీ లేదు ..” అన్నాడు రాజారావు.

ఆ తరువాత ఇంట్లోకి వచ్చినా ఎక్కువ మాట్లాడకపోవడం గమనించింది. రాజారావు కూడా టి.వి. ముందు కూర్చుండిపోయినాడు.

రాత్రి భోజనాలు అయినాక మేడమీదకు వెడుతున్న ముగ్గురినీ గమనించింది. బహుశా తనకు తెలీకూడదని అనుకుంటున్న విషయమేమో అనుకుంటూ వంటింట్లోకి వెళ్ళింది.

డాబామీద వున్న అరుగులమీద కూర్చున్నారు తండ్రీ కొడుకులు.

"మీరు ఇద్దరూ కలిసి ఆలోచించండి ఒకసారి నేను చెప్పినది. ఇంతకంటే ఏమీ చెప్పలేను" అన్నాడు రాజారావు.

"మీరు ఇలా ఎందుకు అంటున్నారో మాకు అర్థం కావటం లేదు నాన్నా! మీకు పెన్షన్ వస్తుంది. అది చాలదా అంటే మీ ఇద్దరికీ సరిపోయి మిగులుతుంది. మీకు వచ్చే బెనిఫిట్స్ డబ్బు కూడా ఫిక్స్ చేసుకోవచ్చు. అత్యంత అవసరమే వస్తే మేము లేమా? ఇన్ని రోజులూ లేనిది మీరిలా ఆలోచించడం ఏమిటో అర్థం కావటం లేదు. నెలకు రెండు వేలు పంపడానికి కొన్నిసార్లు కాస్త ఇబ్బంది అవ్వచ్చు. మాకూ పిల్లలు పెద్దవాళ్ళు అవుతున్నారు. వాళ్ళ అవసరాలు తీర్చాలి కదా.." పెద్దవాడైన శివ సంభాషణ మొదలుపెట్టాడు.

"నిజమేరా... ఇది మీకు అర్థం అవడానికి ముందు నేను మీ నాన్నమ్మ గురించి చెప్పాలి. మీకు తెలుసు కదా నాన్నమ్మకు మేము ముగ్గురు అన్నదమ్ములం. తాత చనిపోయాక మమ్మల్ని పెంచడానికి చాలా కష్టపడింది. చివరి రోజుల్లో ఒక్కొక్కరి దగ్గర కొన్ని రోజులు అంటూ ఒక్కొక్కరి దగ్గరికీ తిప్పాము ఆమెని. మాకోసం ఎంతో కష్టపడిన ఆమెకు సుఖం ఇవ్వలేదు అని చాలా ఫీల్ అయ్యాను. ఎప్పుడూ ఏమీ అడగలేదు ఆమె. కొన్నిసార్లు చిన్న మొక్కు కోసమో, కొన్ని అవసరాలకు డబ్బు కావలసివస్తే మీ అమ్మని చాలా ఇబ్బందిగా అడిగేది. ఒకసారి నేను విని చాలా బాధపడ్డాను. మాకోసం ఇంత కష్టపడ్డ ఆమెకు ఎందుకు ఎప్పుడూ కొంచెం డబ్బు ఇచ్చి పెట్టాలని తోచలేదు మాకు? అప్పట్లో అటువంటి ఆలోచనే రాలేదు మాకు. చివరకు తను పోయేనాటికి ఆమె తమ్ముడు సుబ్బు మామయ్య డబ్బు లేక చాలా ఇబ్బంది పడ్డాడట. ఆ సంగతి అమ్మ మాకు చెప్పకుండా బాధ పడినట్టుంది. చివరకు తన చేతిగాజు ఇచ్చి 'నీవు ఇవ్వగలిగినప్పుడు నా కొడుకు రాజాకు ఇవ్వు' అని చెప్పిందని ఆ డబ్బు ఆయన తిరిగి ఇచ్చినప్పుడు తెలిసి సిగ్గ

# గాలిపటం

అగ్రహారంలో కారు వచ్చిందంటే ఎంత సంబరమో...

రయ్యని వచ్చిన కారు రామయ్యగారింట ఆగిందంటే ముప్పై తలకాయలు తలతిప్పి చూసినాయి.

'ఎవరబ్బా ఇంత పొద్దులో' అనుకుంటూ ఇంటి ముందుకు తొంగిచూసిన రామయ్య కారు దిగి లోపలకు వస్తూ కొడుకు రాజా కనిపించేసరికి ముఖం వెలిగిపోయింది.

"అదేందిరా.. చెప్పా చెయ్యకుండా..." ఆయన మాటలు పూర్తి కాకుండానే డ్రైవర్ డిక్కీ తీసి సూట్‌కేసులు లోపలికి తెచ్చాడు.

హాల్లో సందడి విని "ఎవరూ?..." అంటూ వంటింట్లో నుండి వచ్చిన సీతమ్మ కొడుకు రాజాను చూసి ఆశ్చర్యపోయింది.

"అరె.. రాజా, నీవు వస్తున్నట్టు మీ నాయనకు చెప్పినావా? ఆయన నాతో చెప్పనే లేదు చూస్తివా.." అంది రామయ్యను చూస్తూ.

లోపలకు వచ్చిన రాజా తల్లిదండ్రీ కాళ్ళు కళ్ళకద్దుకుని "ఎవ్వరికీ చెప్పలేదులే అమ్మా.. సంక్రాంతి గదా ఒక్కసారి పల్లెకు వస్తే బాగుంటుందనిపించింది అంతే..." నవ్వుతూ అన్న అతని మాటల్లో ఎక్కడో అపశ్రుతి జీర ఎవరూ గమనించే స్థితిలో లేరు...

రాజా అర్జెంటుగా స్నానాల గదిలోకి దూరితే సీతమ్మ కొడుకు వచ్చిన సంతోషంతో కాఫీ పెట్టడానికి వంటింట్లోకి పోయింది.

ముఖం తుడుచుకుంటూ వంటింట్లో అమ్మ దగ్గరికి వచ్చిన కొడుకును ఆప్యాయంగా చూస్తూ "రాజా ఎందుకురా ఇంత సన్నగా అయిపోయినావు? తిండి తింటా వున్నావా అక్కడ? మన భోజనం దొరకదంట కదా..." అంది.

ఆమె మాటలకు ఒక్కసారిగా పెల్లుబుకుతున్న కన్నీళ్లను ఆపుకుంటూ "రెండేళ్ళు అయిపోయింది కదా అమ్మా... మీ దగ్గరకు రావాలనిపించింది..." అన్నాడు.

అమ్మ ఇచ్చిన కాఫీ తీసుకుని "అమ్మా, నీవు కూడా రా.." అంటూ తులసికోట దగ్గర కూర్చున్నాడు..

సీతమ్మ వచ్చి రాజా దగ్గర కూర్చుని కొడుకును తనివితీరా చూస్తూ "నీకు అమెరికాలో చాలా బాగుంటుందని అందరూ చెబుతా వుంటారు. పెళ్లి సంబంధాలు శానా వస్తా వున్నాయి. ఇప్పుడే చేసుకోను అని మీ నాయనకి చెప్పినావంట గదా... నీవు పెళ్ళిచేసుకుని భార్యను తీసుకుపోయినాక, మనమూ ఒకసారి పోయి వద్దాము అంటా వున్నాడు మీ నాయన. కొడుకు అమెరికాలో ఉంటూ తల్లిదండ్రులను తీసుకుపోయినాడంటే దాని లెక్కే వేరు.." సంతోషంగా చెబుతున్న అమ్మను సూటిగా చూడలేకపోయినాడు రాజా.

"భోగి, సంక్రాంతి, కనుమా ముందులాగే చేస్తా వున్నారా అమ్మా!" టాపిక్ మార్చాడు.

"అగ్రహారంలో సంబరాలు ఎప్పుడైనా తగ్గినాయా? వానచినుకు లేకపోయినా వీటికేమీ తక్కువలేదు..." రాయలసీమలో ఎంత కరువు వున్నా మూడు రోజుల పండగను మరవరు అన్న సంతోషమూ, బాధ వున్నాయి ఆ మాటల్లో.

"భోగిమంటలకు పాత సామాను ఇప్పుడూ ఇస్తున్నారా?" అడిగాడు అమ్మని.

# ఆశయం

**బి.**టెక్. అవగానే రాజేష్ పల్లెకు వస్తే వరవరరావు దంపతులు ఆశ్చర్య పోయారు.

"అదేమిటి అమెరికా వెళ్ళే ప్రయత్నంలో వుంటాడనుకుంటే మేనల్లుడు పల్లె దోవ పట్టినాడు" అన్నాడు నవ్వుతూ.

పిల్లలు లేని కారణంగా మేనల్లుడు అంటే విపరీతమైన ఇష్టం వరవరరావుకు.

"కొంచెం మాట్లాడాలనే వచ్చా మామయ్యా..."

"ఏమి సంగతి? లవ్ ప్రాబ్లమా?" అని అడిగాడు ఆసక్తిగా. ఈ వయసులో అదే పనిగా పని మీద వచ్చానంటే అదే అనుమానం వచ్చింది.

"చ...ఛా.. అదేమీ కాదు..." అని అత్త ఇచ్చిన కాఫీ అందుకున్నాడు రాజేష్. ఇంతలో ఎవరో వస్తే "నీవు రెస్ట్ తీసుకో.." అని వారితో మాట్లాడడానికి వెళ్ళిపోయాడు.

భోంచేసి, కాస్సేపు పడుకుని సాయంకాలం పొలాల వైపు వాకింగ్ వెళ్ళాడు రాజేష్.

పొలాల్లో నడుస్తూ చుట్టూ గమనించిన రాజేష్ చాలా డిసప్పాయింట్ అయ్యాడు.

మామయ్య పొలాలు అంటే పచ్చని చేలు... సినిమాల్లోలాగా పదాలు పాడుతూ పంటను కోసే పడచులూ... కానుగ చెట్టు కింద కూర్చుని సరసాలాడుతూ భోంచేసే రైతు కుటుంబాలూ... చెరువులో ఈతకొట్టే పిల్లలూ, గట్టుమీద ఆడుకునే పిల్లలూ... ఇలా ఎన్నో విధాలుగా వూహించుకున్న రాజేష్‌కు ఎదురైన సీను వేరు.

ఎక్కడో తప్ప పచ్చగా లేని పొలాలూ, నీరు లేక పంట సరిగా పండక పశువులకు వదిలేసిన టమాటా చెట్లూ, పండిన పంటకు ధర గిట్టక, దారి పక్కన పారబోసిన టమాటాల కుళ్ళు వాసనా, బీడు బడిన పొలంలో చిన్నగడ్డితో షెడ్డు వేసుకుని రెండు ఆవుల్ని ఉంచుకున్న కుటుంబాలూ. గొర్రెలని, మేకల్నీ మేపడానికేమో కనిపించని పచ్చగడ్డి కోసం దూరంగా తోలుకుపోతూ వున్నట్టు కనిపించే గొర్రెల కాపర్లూ... ఏదీ బాగా కనిపించలేదు.

అదే అన్నాడు మామయ్యతో "మీకున్న పొలాలూ, వాటిలో పండించే పంటలూ, ఇంటికి వచ్చిపోయే రైతులూ, వసారాలో, ఎదురుగా వున్న గరిసెలో నిండిన ధాన్యం ఎంతో ఆసక్తిగా చెప్పేది అమ్మ చిన్నప్పుడు... ఇప్పుడు అవేమీ కనిపించడం లేదు ఎందుకు మామయ్యా!" అని.

మేనల్లుడి మాటలకు నిట్టూరుస్తూ "అవునురా రాజేష్, నేనూ, మీ అమ్మ చిన్నతనంలో అలాగే వుండేది. కొంత కౌలుకు ఇచ్చి, కొన్ని సొంతంగా చేసే పొలాలూ ఉండేవి. చేతినిండా పని.. రైతు పచ్చగా ఉండేవాడు. భూస్వాములూ హాయిగా వుండేవారు. కాలం మారింది..." అంటూ ఉండగానే ఒక పదేళ్ళ పిల్లవాడు పరిగెత్తుకుంటూ వచ్చి "నాగన్న పురుగుల మందు తిని పడిపోయినాడు దొరా... ఆస్పత్రికి తీసకపోతావుండారు. మీకు చెప్పమన్నారు..." అన్నాడు ఒగరుస్తూ.

వెంటనే లేస్తూ "సుభద్రా, నేను బయటకు వెడుతున్నా" అని కేకేసి ఆ అబ్బాయితో "పద నేను వస్తా.." అని బయటకు నడిచాడు.

రాజేష్ కూడా ఆసక్తిగా అనిపించి మామయ్య వెంట వెళ్ళినాడు.

నోట్లో నురగతో అపస్మారకస్థితిలో వున్నాడు నాగన్న. 108 రావటం ఆలస్యం అయిందని ట్రాక్టర్‌లో ఎక్కిస్తున్నారు. నాగన్న భార్య మామయ్యను చూసి మరింత గట్టిగా ఏడ్చింది.

**End of Preview.**

**Rest of the book can be read @**

**http://kinige.com/book/Manasuku+Chikitsa**

* * *